సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
ఆదివారం 22 మార్చి 2026

# హనుమంత రాయ చౌదరికి నివాళులర్పించిన రాయల్ మురళి.



**కళ్యాణదుర్గం మార్చి 21 సీమ వార్త.**

కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో ఎర్రంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కళ్యాణ్ దుర్గం మాజీ శాసనసభ్యులు ఉన్నాం హనుమంతరాయ చౌదరి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి నివాళులర్పించారు

## మూతపడ్డ.... ఫ్యాక్టరీలకు

# మోక్షం ఏది!

- మూతపడ్డ కర్మాగారాలు తెరిచే ఆలోచన లేదా --- అడిగే జనం లేరు..!!
- పరిశ్రమల ఏర్పాటుపై వరుస ప్రకటనలు
- ఉద్యోగ భర్తీపై ఊరించే ప్రకటనలు
- పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య
- పరిశ్రమల ఏర్పాటు పై సర్వత్రా ఉత్కంఠ.
- పురం ప్రాంతంలో... చక్కెర, పరిశ్రమల మాటేంటి, పెనుగొండ వద్ద అల్విన్ వాచ్ పరిశ్రమ, గుంతకల్లు వద్ద నూలు పరిశ్రమ ఊసే లేదు.

పెనుగొండ వద్ద వచ్చిన... నిరుద్యోగులకు ఉద్యోగాలకు మొండిచేయ్యేనా.

- లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 100 ఎకరాలు సేకరించిన నిరుపయోగమేనా.




**( అనంతపురం డెస్క్ -- సీమ వార్త ):**

అనంతపురం జిల్లా వర్షపాతం అత్యంత తక్కువ గల జిల్లా కావడం, నదీ జలాలు లేకపోవడం కారణంగా రైతులు కేవలం మెట్ట పంటలపై ఆధారపడి జీవిస్తున్నారు. దశాబ్దాలుగా కరువుతో కటకట కడుతూ మూడుపూట్ల ఐదు వేళ్ళు నోటిలోకి వెళ్ళకున్నా కలో గంజి తాగి కడుపు నింపుకున్న జనం ఈ జిల్లాలో ఉన్నారు.ఒకప్పుడు కడుపునిండా తినేందుకు తిండి గింజలు లేక కుటుంబాలు పస్తులతో గడిపిన విషయాలు కొత్తవేమీ కాదు.అదే సందర్భంగా వరస కరువులతో అల్లాడిన జిల్లా ప్రజల కడుపునిం పేందుకు గంజి కేంద్రాలు ఏర్పాటు చేసిన సంగతి మన అధికారిక రికార్డులు తెలియచేస్తున్నాయి . ఈ నేపథ్యంలో - మిగతా3లో











# జాబ్ కేలండర్లో...వంద కోట్ల కేటాయింపుపై వందనాలు

**ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన... గుమ్మడి అనంత జిల్లా గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్.**

**జాబ్ కేలండర్లో గ్రంధాలయ శాఖకు...100 కోట్ల కేటాయింపు పై వడ్డే వెంకట్ హర్షం.**





**అనంతపురం మార్చి 21 సిమ వార్త.**

కూటమి ప్రభుత్వం చెప్పిన హామీ విధంగా 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేశారు. విడుదల చేసిన జాబ్ కాలండర్లో గ్రంథాలయం కు 100 ఉద్యోగాలు ఇవ్వడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయం చైర్మన్ వడ్డే వెంకట్ గారు హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి,ఐటీ,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారి చిత్ర పటాలకు అనంతపురం జిల్లా గ్రంథాలయంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఇక ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నారా లోకేష్ గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయం చైర్మన్ వడ్డే వెంకట్ గారు, కురుబ సాధికార సమితి కన్వీనర్ గంగులకుంట రమణ గారు,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి పరశురాం, గ్రంథాలయం సిబ్బంది, వడ్డే చంద్ర గారు, ధర్మవరం నియోజకవర్గ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి డేరంగుల రాజా మరియు నిరుద్యోగులు పాల్గొని పాలాభిషేకం చేశారు. చిరు ద్యోగులు ఎంతో ఆనందంతో కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు

# చౌదరి మరణాన్ని మరువలేం..!!

**రాజకీయాలలో నిబద్ధత కలిగిన మంచి నాయకున్ని కోల్పోయాం**

**మంత్రి సవితమ్మ, మాజీ మంత్రులు పరిటాల సునీతమ్మ, పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే సింధూర రెడ్డి.**





**కళ్యాణదుర్గం, మార్చి 21 సీమవార్త:**

కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతితో రాజకీయాలలో నిబద్ధత కలిగిన మంచి కోల్పోయామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, మాజీ మంత్రులు పరిటాల సునీతమ్మ, డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే సింధూర రెడ్డి, కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ అజాతశత్రువుగా , ప్రజా పరిపాలనలో మంచి పేరు తెచ్చుకున్న నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామంలో ఉన్నం హనుమంతరాయ చౌదరి పార్థివదేహానికి టీడీపీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉన్నం కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, కుమారులు మారుతి, ఉదయ్ తదితరులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో క్లిష్ట పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఉన్నం హనుమంతరాయ చౌదరి ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు సమర్థ నాయకత్వం వహించి కార్యకర్తలకు అండగా నిలిచారని కొనియాడారు. గ్రామ వార్డు సభ్యుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం సర్పంచ్, మండల కన్వీనర్, ఎంపీపీ, సింగిల్ విండో అధ్యక్షుడు, అనంతరం కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా అంచెలంచెలుగా ఎదిగిన ఆదర్శ నాయకుడని పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా, - మిగతా3లో

# తిరుమలలో ఘనంగా నారా దేవాన్ష్ జన్మదిన వేడుక

- శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం
- అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షల విరాళం
- భక్తులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించిన కుటుంబ సభ్యులు



**మడకశిర మార్చ్ 21 సీమ వార్త** :ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మనవడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదిన వేడుక తిరుమలలో శనివారం ఘనంగా జరిగింది. నారా దేవాన్ష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబం శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. సీఎం చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, కుమారుడు నారా దేవాన్ష్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు, టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద క్యూ కాంప్లెక్స్ లో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. అన్నప్రసాద వితరణ కోసం ఒక్కరోజు వ్యయం అయ్యే మొత్తం రూ.44 లక్షలను శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు నారా కుటుంబం విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, నారా దేవాన్ష్ భక్తులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం అందరూ కలిసి స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్రతో పాటు పలువురు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నాడు పత్తి మాటిచ్చాడు...... నేడు పత్తి నెరవేర్చాడు.

- డిగ్రీ కళాశాల జట్టుకు క్రికెట్ గ్రౌండ్ మ్యాట్ అందజేసిన.. పత్తి చంద్రశేఖర్







బుక్కపట్నం మార్చి 21 సీమ వార్త.

బుక్కపట్నం మండల కేంద్రంలోని పత్తి కళాశాల లోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రికెట్ జట్టు కోచ్ ఓబులేసు కెప్టెన్ సాయికుమార్ కు జనసేన పార్టీ కార్యాలయంలో క్రికెట్ మ్యాట్ ను అందజేశారు జనసేన నాయకుడు పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో హామీ ఇచ్చిన మాట ప్రకారం క్రికెట్ జట్టుకు గ్రౌండ్ మ్యాట్ అందజేయడం జరిగింది క్రీడాకారులకు క్రికెట్ ద్వారా మానసిక ఉల్లాసం క్రీడాకారుల్లో ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి తనవంతుగా జట్టుకు క్రికెట్ గ్రౌండ్ మ్యాట్ అందజేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బుక్కపట్నం మండలం యువ నాయకుడు తోట అనిల్ కుమార్ నీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవ రాయుడు స్కూల్ కమిటీ అధ్యక్షుడు రాయల్ రమణ దాసరిశ్రీనివాసులు , రామాంజనేయులు , క్రాంతి , గంతోడు బాబు , గూడ సోము , కెంపుల జనార్ధన్ , నాగేంద్ర , ఐటీ వింగ్ ఇంచార్జి విష్ణువర్ధన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్ డిగ్రీ కళాశాల క్రికెట్ జట్టు కెప్టెన్ సాయికుమార్ క్రికెట్ జట్టు కోచ్ ఓబులేసు టైలర్ శివ పాల్గొనడం జరిగింది

# దేశాన్ని శక్తివంతమైన భారతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్





సోమందేపల్లి, మార్చి 21 సీమ వార్త

భారత దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబాభవాని ఆలయంలోని ఎస్ ఎస్ కే ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -2026 కార్యక్రమం నిర్వహించారు. బూత్ స్థాయి కార్యకర్తలు,వివిధ మోర్చాల ప్రతినిధులు హాజరయ్యారు. మండల అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ బీజేపీ సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశ సేవను లక్ష్యంగా పెట్టుకుని ఏర్పడిన ఒక జాతీయ ఉద్యమమని పేర్కొన్నారు.ఈ రోజు ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు కలిగిందని తెలిపారు. పార్టీ చరిత్రను, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్తకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం అదే అన్నారు. బీజేపీ ఒక్కరోజులో ఏర్పడిన పార్టీ కాదని, దీని చరిత్ర చాలా గొప్పదని తెలిపారు. 1951లో మహానేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు భారతీయ జనసంఘ్ అనే పార్టీని స్థాపించి జాతీయత, భారతీయ సంస్కృతి ఆధారంగా రాజకీయాలను ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. ఆ ఉద్యమాన్ని బలోపేతం చేసిన ప్రముఖ తత్వవేత్త దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం(ఇంటెగ్రల్ హ్యూమానిజం) సిద్ధాంతం బీజేపీ ఆలోచనలకు పునాది అని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ భారత దేశాన్ని ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి పథంలోకి తీసుకెవెళతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పలు మహత్తర పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పేద మహిళలకు ఉచిత వంటగ్యాస్ కనెక్షన్లు ప్రారంభించిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా 9 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయని చెప్పారు.గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. త్వరలో ఇంటింటి ఓటరు సర్వే ద్వారా బోగస్ ఓట్లు బయట పడతాయన్నారు.ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని పలు మీడియా చానళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షాకే ఓబులేష్ , నాయకులు ఏబీ రమణమూర్తి, మేడం వరప్రసాద్, సీనియర్ నాయకులు బండారు నాగప్ప, సోమశేఖర్, నిమ్మకాయల ప్రసాద్, అంజినప్ప, బాలగోపాల్, ప్రధాన కార్యదర్శి గిరీష్, యువమోర్చ మండల అధ్యక్షులు బాలాజీ, కోశాధికారి పూజారి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, యువమోర్చ ప్రధాన కార్యదర్శి తల్లం సతీష్, చాకర్లపల్లి తిమ్మారెడ్డి, రామాంజనేయులు, నరసింహులు, అఖిల రెడ్డి, శకుంతల, నారాయణమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాహ్ దయ ప్రతి ముస్లిం కుటుంబంపై ఉండాలి

....రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్షలి

....ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీలి

....ముస్లింల ఆర్థిక, సామాజిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యేలి

.....ముస్లింలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్న ఎంపీ అంబికాలి





అనంతపురం, మార్చి 21 సీమ వార్త

- అల్లాహ్ దయతో ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా ఉండాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ సందర్భంగా అశోక్ నగర్ లోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 2024లో చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. ముస్లిం, మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న 90 కోట్ల రూపాయల మేర ఇమామ్, మౌజన్లకు వేతనాలను చెల్లించాలన్నారు. ఇప్పుడు తాజాగా మరో 45 కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు. మసీదుల్లో మౌలిక వసతులు కూడా కల్పించినట్లు తెలిపారు. ముస్లింల పక్షపాతిగా మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. అమరావతితో పాటు కడపలో కూడా హజ్ హౌస్ ల నిర్మాణాలను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. దుల్హన్ పథకాన్ని హజ్ యాత్రకు ఆర్థిక సాయం వంటి వాటితో పాటు బడ్జెట్లో 6090 కోట్ల రూపాయలు ముస్లిం మైనార్టీలకు కేటాయించారన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా చదివించే విధంగా 15వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నారని.. ఈ పథకం వల్ల ముస్లిం మైనార్టీ కుటుంబాల్లో అందరు పిల్లలు చదువుకుంటున్నారన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడుకుంటూ.. త్యాగాన్ని పంచుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఈ పండుగ జరుపు కుంటున్నారన్నారు. అందరూ బాగుండాలని వేలాది ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మతసామరస్యాన్ని చాటే విధంగా అనంతపురం నగరంలో రంజాన్ పండుగ జరిగిందన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. 6వేల కోట్లకు పైగా బడ్జెట్లో కేటాయించిందన్నారు. ఇక్కడ అనంతపురంలో కూడా జామియా మసీద్ లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీ తెలిపారు.

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ ....





గాండ్లపెంట లో స్థానిక ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు..

గాండ్లపెంట మార్చి 21 సీమవార్త....

నియమ నిష్టలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షను ఆచరిస్తూ ప్రార్థనలతో పరమాత్మ కరుణ కోరుకుంటూ సమానత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీకంగా నిలిచి నెలవంక దర్శనం తో శనివారం ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండలం లోని స్థానిక ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు.అదేవిధంగా మండలంలోని పలుగ్రామాలలో ముస్లిం లందరూ స్థానిక ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు.అనంతరం కొంతమంది మహమ్మదీయులు పేదలకు దానధర్మాలు చేసి రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

## నూతనంగా ఎన్నికైన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కు ఘనంగా సన్మానం

**మడకశిర మార్చి 21 సీమ వార్త:** నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి ని శనివారం ఘనంగా సన్మానించిన వైఎస్ఆర్సిపి నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీ నాగభూషణ్ రెడ్డి,మండల కన్వీనర్ కలుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, మాజీ మండల కన్వీనర్ రామ్ రెడ్డి, తాలూకా యూవజన నాయకులు శేషాద్రి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి పట్టణ నాయకులు ఎస్. బాబు, సురంగల్ నాగరాజు,లక్ష్మీనరసప్ప రామచంద్రప్ప,చాకలి గోవిందప్ప, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## ఉగాది పురస్కారాలు అవార్డు పొందిన కవి శివన్న కు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 21 సీమ వార్త** :ఉగాది పురస్కారాలు సందర్భంగా అవార్డు పొందిన కవి డాక్టర్ శివన్న శనివారం పట్టణంలోని బాలుల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఘనంగా సన్మానించారు. ఉగాది సందర్భంగా బీసీ శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న శివన్నను డాక్టర్ శ్రీనివాస్ మూర్తి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ శివన్న అవార్డు పొందడం నియోజకవర్గానికి ఎంతో బృహత్తర కార్యక్రమాన్ని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి మరిన్ని అవార్డులు పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రంగస్వామి, దేవరాజు, రైల్వే ఉద్యోగి మోపురుగుండు రాజన్న, తదితరులు ఉన్నారు.

## రంజాన్ నాడు... సామూహిక ప్రార్థనల్లో ముస్లింలు.

.....గోరంట్ల ఈద్గాలో ఘనంగా రంజాన్ వేడుకలు





గోరంట్ల మార్చ్ 21 సీమ వార్త.

గోరంట్ల పట్టణం లోని నూతన ఈద్గాలో జరిగిన రంజాన్ సామూహిక నమాజ్ కార్యక్రమంలో వేలాదిమంది మత పెద్దలు, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ పవిత్ర వేడుకలో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే సందేశాన్ని ఈ వేడుక చాటిచెప్పింది, ఈ సందర్భంగా ఉదయం 7-15 గంటలకే ఈద్గా మైదానంకు పట్టణం లోని అన్ని మసీదుల నుండి ర్యాలీగా భక్తి శ్రద్ధలతో చేరుకొని, ముస్లిం మత గురువు ఆధ్యాత్మికతను బోధించారు,శాంతి స్వభావతుత్వంతో ప్రతి ఒక్కరు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని, ప్రతి ఒక్కరు దేవుని దృష్టిలో సమానమేనని బోధించారు,నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలయం చేసుకుని, శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

## ఘనంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



**గోరంట్ల మార్చి 21 సీమ వార్త.**:రంజాన్ పండుగ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం మైనార్టీలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు, ఈదుల్ ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా జామియా మసీదు వారు, మదరసా కమిటీ,మదీనా మసీదు ,జమియత్ కమిటీ సభ్యులు తో కలసి అందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఆకాక్షించారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, మదరసా సదర్ హైదర్ సాబ్,నూర్ మహమ్మద్,రిటైర్డ్ ఈఓ మహబూబ్ బాషా, డైరెక్టర్ నబీ రసూల్, షామీర్, షర్ఫుద్దీన్,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతరాయ చౌదరి కి ఘన నివాళి అర్పించిన డా. ఎన్. రఘువీరారెడ్డి



**మడకశిర మార్చి 21 సీమ వార్త:** కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, రాజకీయ సీనియర్ నాయకులు ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతి పట్ల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సి డబ్ల్యు సి సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం వారి నివాసానికి చేరుకున్న రఘువీరారెడ్డి హనుమంతరాయ చౌదరి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్ట సమయంలో వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ , కేటి శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలు



**అమరాపురం మార్చి 21 సీమవార్త**

మండల కేంద్రమైన అమరాపురం నందు ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలో అమరాపురం నందు ఉన్న మదీనా మరియు జామియా మసీదుల నుండి ర్యాలీగా ఈద్గా మైదానం వరకు వెళ్లి మసీదుల ముతవల్లిలు మరియు ముస్లిం మత పెద్దల సమక్షంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. నిరుపేదలకు వస్తువులు దానం చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు హిందూ సోదరులు రంజాన్ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## 23న అమరాపురం పంచాయతీ కార్యాలయంలో వేలంపాట

**అమరాపురం మార్చి 21సీమవార్త**



అమరాపురం పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయితీకి ఆదాయ వనరుగా ప్రతిఫలమునిచ్చు వారపుసంత, బస్టాండ్ ,దినసరి సంత లను 2026-27వ ఆర్థిక సంవత్సరమునకు ఈనెల 23న ఉదయం 11 గంటలకు అధికారుల సమక్షమున గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణము నందు బహిరంగ వేలము నిర్వహించబడునని గ్రామపంచాయతీ కార్యదర్శి పియోగానంద్ తెలిపారు.సదరు వేలమునకు ధరావత్తు మొత్తము వారపుసంతకు.20వేలు, బస్టాండ్ కు.20వేలు, దినసరి సంతకు20వేలు డిపాజిట్ చెల్లించి వేలమునందుపాల్గొనవలయునని ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనువారు పంచాయితీకి ఎటువంటి బకాయి ఉండరాదన్నారు.

## రాష్ట్ర బాలుల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులకు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 21 సీమ వార్త:** రాష్ట్ర బాలుల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని శనివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రంగస్వామి, శివన్న, దేవరాజు, రైల్వే ఉద్యోగి రాజన్న తదితరులు పట్టణంలోని ఆయన స్వగృహంలో పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ

**టి సుండుపల్లి మార్చి 21 సీమ వార్త**



మండలంలోని అగ్రహారం మరియు జీకే రాచపల్లి ఈద్గాల సమీపంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మానవత కార్యవర్గ సభ్యులు మేకల ఉస్మాన్ బాషా దాతృత్వంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. వేడికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించారని వారు అభినందించారు. ఈ కార్యక్రమశీ లో మానవత కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**టి సుండుపల్లి మార్చి 21 సీమ వార్త**



మండల పరిధిలోని ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గా వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మండల ఎస్ఐ హుసేన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఈనెల 25న లేపాక్షి వారపు సంత బహిరంగ వేలం

**లేపాక్షి సీమ వార్త :** లేపాక్షి గ్రామ పంచా యతీకి సంబంధిం చిన బస్టాండు ప్రాంతం తో పాటు వారపు సంత కు ఈనెల 25న ఉద యం 11 గంటలకు సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యా లయం నందు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్న పంచా యతీ కార్యదర్శి తెలిపారు. వేలం దక్కించుకున్న వారు 2026-27 సంవత్స రానికి సంబంధించి సొంత గేటు వసూలు చేసుకోవచ్చన్నారు. వేలంపాటలో పాల్గొ నేవారు బస్టాండు ప్రాంతంకి సంబంధించి 50,000, వారపు సంతకు సంబంధించి 50,000 డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొన్నవారు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదని తెలిపారు. వేలంలో హెచ్చు పాడిన పాటదారుడికి సంవత్సరం పాటు గేటు వసూలు చేసుకుని అవకాశం ఉంటుందని, వేలంలో పాడిన మొత్తంలో 75 శాతం వెంటనే నగదును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే పాట దారులు మరిన్ని వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవచ్చని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## సంస్మరణ సభకు తరలి రండి



**మడకశిర మార్చి 21 సీమ వార్త:** ఉమ్మడి అనంతపురం జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి చైతన్య గంగిరెడ్డి ఈనెల 17వ తేదీ స్వర్గస్తులైన విషయం ఎంతో దిగ్భ్రాంతికరం .రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఆయన రాయలసీమ తాగునీటి సాధన సమితి నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తన విశిష్ట సేవలను అందించినారు. అలాంటి సేవాభావం కలిగిన నాయకుడిని కోల్పోవడం సమితికి , రాయలసీమ ప్రాంతానికి తీరని లోటు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆయన సేవలను స్మరించుకుంటూ సమస్మరణ సభను ఆర్ అండ్ బి సమావేశ మందిరము నందు 2026 మార్చి 22 న ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరిగినది. జలసాధన సమితి సభ్యులు, పట్టు రైతులు ఈ సంస్మరణ సభలో పాల్గొని మహానుభావునికి నివాళులు అర్పించవలసినదిగా రైతు సంఘం అధ్యక్షుడు సోంకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సామకోటి ఆధ్వర్యంలో..నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు



**పుట్టపర్తి మార్చి 21 సీమ వార్త.**

నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్ధులకు పళ్ళు పంచిపెట్టిన సామకోటి ఆదినారాయణ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మనవడు, విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు వారసుడు నారా దేవాన్ష్ పేరిట జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యక్షంగా తయారు చేసిన జీతం కట్ చేసి పలువురి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రాయవరం ఓ ఇంట్లో చోరీ

**- బంగారు నగలతో పాటు డబ్బులు**

**- ఆస్తుల ధ్రువీకరణ పత్రాలు అపహరణ .....**

**టి సుండుపల్లి మార్చి 21సీమ వార్త**



మండలం రాయవరం కస్పా లో 19వ తేదీ ఉగాది రాత్రి ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు, పగలగొట్టి ఇంటిలోకి చొరబడి గుర్తు తెలియని దుండగులు. బీరువా తాళాలు , వాకిళ్లను పగలగొట్టి బంగారు ఆభరణాలు , డబ్బులు,విలువైన ఆస్తి పత్రాలను అపహరించినట్లు బాధితులు తెలిపారు. స్థానికులతో సమాచారం తెలుసుకున్న బాధితులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై హుస్సేన్ సిబ్బందితో పరిశీలించినట్లు తెలియజేశారు. చోరీపై ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేస్తామన్నారు...

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి



**అమరాపురం మార్చి21 సీమవార్త**

మండల పరిధిలోని కాచికుంట గ్రామానికి చెందిన నాగేంద్రప్ప వయసు 55 సంవత్సరాలు జీవితంపై విరక్తి చెంది పురుగుల మందును త్రాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు మరియు మృతుడి బంధువులు తెలిపిన వివరాల మేరకు మృతుడికి ఒక కుమారుడు ఒక కూతురు సంతానము అని, ఇతని భార్య 7 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయినది. ఒంటరితనాన్ని భరించలేక, భార్య చనిపోయిన విషయంలో దిగులు పడుతూ త్రాగుడుకు బానిసై ఉగాది పండుగ రోజు ఊరిలో వారందరూ పండగ చేస్తూ ఉండగా ఇంటిలోభార్య లేని లోటుతోపాటు పిల్లలు రాకపోవడంతో ఈ బ్రతుకు వద్దనుకుని పురుగుల మందు తీసుకొని తన పొలం వద్దకు పోయి త్రాగి కడుపులో మంట అని అరుస్తూ ఉండగా తన తమ్ముడు ముదిరాజ్ ప్రభుత్వాసుపత్రికి తీసుకొని పోగా డాక్టర్ల సలహా మేరకు మడకశిర ప్రభుత్వాసుపత్రి అక్కడి నుండి హిందూ ప్రభుత్వ ఆసుపత్రి అక్కడ నుండి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడైన ఎన్ నవీన్ కుమార్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఎం. రామాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చిలకం మధుకు.. జన సైనికుడు సురేష్ ఆహ్వానం




**గోరంట్ల మార్చి 21 సీమ వార్త**

జనసేన నాయకుడు జిల్లా కార్యదర్శి గోరంట్ల సురేష్ నూతన గృహప్రవేశం కి రావాలంటూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి గారిని ఆహ్వానం అధించిన గోరంట్ల జనసేన నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సురేష్. జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తురి వెంకటేష్. మండల నాయకుడు దేవుల చెరువు రమేష్ పాల్గొన్నారు.

## ఆంధ్ర -కర్ణాటక సరిహద్దు లో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ ఐ గోపాల్ కృష్ణ




**ఆమడగూరు మార్చి 21సీమవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు పరిధిలో ని స్థానికనారాయణ స్వామి మఠం కూడలి వద్ద శనివారం నాడు స్థానిక ఎస్ ఐ గోపాల్ కృష్ణ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులతో ఎస్ ఐ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దుల్లోని రాక పోకల వాహనాల కు తప్పకుండ ఆర్ సి లు హెల్మెట్ లు,లైసెన్సులు ఉండాలని, గ్యామలింగు, మట్కా,జూదం, కర్ణాటక మద్యం సరఫరా లాంటివి జరగకూడదని లేని యెడల ఫైన్ మరియు జైలు శిక్షలు కూడా వుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తో పాటు ఆమడగూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్ధనలు



**ఓబులదేవరచెరువు (మార్చ్22) సీమవార్త:** రంజాన్ పండగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.మండల కేంద్రమైన ఓడి చెరువు, కొండకమర్ల,సున్నంపల్లి, మల్లాపల్లి తదితర ప్రాంతంలో ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ముస్లిం సోదరులు ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు.ఈ సందర్భంగా దేవుని కృప పొందాలంటే చేయవలసిన దాన,ధర్మాల గురించి మత పెద్దలు ప్రసంగించారు.అలాగే ముస్లిం ఐదు పూట్ల నమాజు చదవాలని అప్పుడే దేవుని అనుగ్రహం పొందుతార న్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు,ముస్లింలు పాల్గొన్నారు.

## మంత్రి పదవుల కోసం యువ ఎమ్మెల్యేల విజ్ఞప్తి



**బళ్లారి, మార్చి 21 సీమవార్త:** బెంగళూరులో 48 మంది ఎమ్మెల్యేలు సమావేశమయ్యారన్న విషయం నిజమే. వారందరూ పార్టీ శ్రేయస్సు కోసమే సమావేశమయ్యారు. తొలిసారి గెలిచినవారు, రెండోసారి గెలిచినవారు అందరూ కలిసి ఈ సమావేశం నిర్వహించారు. యువతకు మంత్రి పదవులు కేటాయించాలని తాము విజ్ఞప్తి చేశామని నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి తెలిపారు. నగరంలో రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతూ, యువతకు మంత్రి పదవులు కల్పిస్తే అది పార్టీకి ఎంతో మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపే ఈ విషయమై భేటీకి సమయం కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆయన ఢిల్లీ హైకమాండ్ నాయకులను కలవనున్నారు.

"ఢిల్లీ హైకమాండ్ మాకు ఒక కుటుంబం లాంటిది. మేము మా కుటుంబం ముందు మా విజ్ఞప్తిని ఉంచుతాము." మంత్రివర్గ విస్తరణ జరిగితే, తమకు అవకాశం కల్పించాలని తాము వారిని కోరామని ఆయన తెలిపారు. ఈ సందర్భంలో బళ్లారి ఎంపీ ఈ తుకారాం, కార్పొరేటర్ నూర్ మొహమ్మద్ తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# బళ్లారిలో రంజాన్ వేడుకలు: 30 వేల మందికి పైగా ముస్లిం సోదరులతో సామూహిక ప్రార్థనలు

**బళ్లారి, మార్చి 21 సీమవార్త:** పవిత్ర రంజాన్ పండుగలో భాగంగా, బళ్లారి నగరంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న ఈద్గా మైదాన్‌లో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ ప్రార్థన జరిగింది. నగరం మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈసారి, సుమారు 25 వేల నుండి 30 వేల మంది భక్తులు ప్రార్థనలో పాల్గొన్నారు, మరియు ఈద్గా మైదాన్ పండుగ ఆనందంతో నిండిపోయింది. గత నెల రోజుల ఉపవాసం తర్వాత, సామూహిక ప్రార్థనలు చేసిన భక్తులు పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ఉల్ ఫితుర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగలో భాగంగా, పిల్లలు, యువకులు మరియు వృద్ధులతో సహా అన్ని వయసుల



వారు పాల్గొన్నారు, మరియు మైదానంలో భక్తి, సామరస్య వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ట్రాఫిక్ నియంత్రణతో సహా అవసరమైన అన్ని చర్యలను సక్రమంగా అమలు చేయడంతో, రంజాన్ వేడుకలు



ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, బళ్లారి లోక్‌సభ సభ్యుడు ఇ. తుకారాం, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లంప్రశాంత్, మాజీ బుడా అధ్యక్షుడు హుమేన్ ఖాన్, అయాజ్ ఖాన్, ఇబ్రహీం బాబు, పలువురు ఇతర ప్రముఖులు, మత పెద్దలు హాజరయ్యారు.

# మూతపడ్డ.... ఫ్యాక్టరీలకు మోక్షం ఏది..!!

-మొదటిపేజీ తరువాయి

కరువు నివారణ కోసం నదీ జలాలను కాలువల ద్వారా తరలించి వరి పంట సాగుచేయడంతో కేవలం 10 శాతం కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. 90 శాతం కుటుంబాలు ఎప్పటిలాగా కరువుతో నకనక లాడారు. ఈ కరువు నివారణకు, ఉపాధి కల్పనకు, యువతకు ఉద్యోగాల కల్పనకు ప్రత్యామ్నాయం పరిశ్రమలు మాత్రమే..స్వాతంత్ర్యం సిద్ధించిన కొత్తలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం కేంద్రంగా చక్కెర పరిశ్రమ, నూలు పరిశ్రమ ఏర్పాటు చేశారు. ఈ ఆదాయంతో ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎంతో ఎత్తుకు ఎదగకున్నా ఉపవాసాలు లేకుండా తినగలిగే శక్తి లభించింది. జీవన విధానం కొంతలో కొంత మెరుగైంది.అయితే కేవలం ప్రభుత్వం నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ పట్ల ప్రభుత్వానికి గల మోజు తదితర కారణాలతో ఈ రెండు పరిశ్రమలు మొదటిసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన కాలంలో మూతపడింది. ఇదిలా ఉండగా పాత కదిరి తాలూకా, హిందూపురం తాలూకా ప్రాంతాలలో చెరుకు తోటలు సాగుచేసే రైతులు పరిశ్రమ మూతతో చెరుకు సాగును పూర్తిగా మానుకున్నారు. అంతేగాక పెనుకొండ సమీపంలో ఆల్విన్ వాచ్ పరిశ్రమ ఏర్పాటు చేయడంతో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి.ఇక జిల్లాలోని గుంతకల్లు కేంద్రంగా ఏర్పాటు చేసిన నూలు మిల్లు మూతవేశారు. దాదాపు 2000 కుటుంబాలు ఈ పరిశ్రమ మూత తో ఉపాధి కోల్పోయిన సంగతి విదితమే.అదే విధంగా అనంతపురం కేంద్రంగా ఏర్పాటైన హెచ్ ఎం టి.బల్బులు పరిశ్రమ కూడా అర్ధాంతరంగా మూతవేశారు.ఈ విధంగా ఉన్న పరిశ్రమలు మూత వేయించిన ఘనత ఇదే ముఖ్యమంత్రికి దక్కింది.వాటి స్థానంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఉడికించి ఊరించి మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి పదవిని విజయవంతంగా పూర్తి చేసుకుని నాలుగవ సారి ప్రస్తుతం అధికారంలో ఉన్నారు. ఇంత సుదీర్ఘ కాలంలో కేవలం ఒకే ఒక పరిశ్రమ కియా మోటార్స్ ను సాధించారు. అందులో జిల్లా యువతకు ఆశించిన స్థాయిలో ఉద్యగ అవకాశాలు అందలేదు. సాధారణ కిరాణా దుకాణంలో కంప్యూటర్ లో బిల్లు లు వేస్తే నెల వేతనం రూ.15 వేలు ఇస్తున్నారు.దీనికి 10 వ తరగతి విద్యార్హత చాలు.కాగా డిగ్రీలు చదివిన వారు సైతం రోజుకి 10 గంటలు కాళ్లపై నిలబడి పని చేస్తే వచ్చే వేతనం రూ.18 వేలు మాత్రమే..ఈ క్రమంలో కియా రాకతో జిల్లాకు మంచి గుర్తింపు తప్ప ప్రజలకు, నిరుద్యోగులకు ప్రయోజనం లేకుండా పోయింది. ప్రతి ఎన్నికల సమయంలోను హిందూపురం నుండి అనంతపురం వరకు పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేస్తామని మన .ముఖ్యమంత్రి చెపుతూనే ఉన్నారు. మళ్ళీ నాలుగవ సారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్ల కాలం ముగిసింది. ఈ పర్యాయం అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఇక్కడ పరిశ్రమ లు ఏర్పాటు చేసి ప్రజలు వలసపోకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తూ మరో వైపు ఉత్పాదక రంగం పారిశ్రామికీకరణ పెంచి నిరుద్యోగులకు ఉపాధి కల్పన చేయాలని ప్రజలు కోరుతున్నారు.గతంలో మూతపడ్డ నాలుగు పరిశ్రమల ను పునరుద్ధరించడం జరిగితే కొత్తగా భూమి సేకరణ అవసరం ఉండదు. కొత్త నిర్మాణాల అవసరం కూడా ఉండదు .ఇప్పటికైనా ఈ ప్రభుత్వం జిల్లా అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మూతపడ్డ పరిశ్రమలు తెరిపించేందుకు కూడా చిత్తశుద్ధితో కృషి చేయాలని మేధావి వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## పెద్దమండెం పట్టణంలో మిన్నంటిన రంజాన్ సంబరాలు....

# భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు?

**పెద్దమండెం :** క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను పెద్దమండెం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం, ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాహ్‌ను స్మరిస్తూ ఈద్గా మైదానానికి భారీగా చేరుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో మురిసిన ఈద్గా పెద్దమండెం పట్టణంలోని ఈద్గా మైదానం ముస్లిం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే నూతన వస్త్రాలు ధరించిన అబాలగోపాలం ఈద్గాకు చేరుకోవడంతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అల్లాహ్ అక్బర్ అంటూ భగవంతుని నామస్మరణతో పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి.?లోక కల్యాణం కోసం ప్రత్యేక దువా ?వేలాదిమంది భక్తులు ఒకే చోట చేరి సామూహిక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని పఠించారు. అనంతరం ముస్లిం సోదరులు లోక కల్యాణం కోసం, దేశం సుభిక్షంగా ఉండాలని, ?మత సామరస్యానికి ప్రతీక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలుపుకుంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుకలు మత సామరస్యానికి అద్దం పట్టాయి. రేణిగుంట పట్టణంలో కూడా ఇదే తరహాలో భక్తి భావం వెల్లివిరిసింది.?పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు?భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈద్గా వద్ద పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ఎండ తీవ్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థలు ముందస్తు ఏర్పాట్లు చేశాయి. శాంతియుత వాతావరణంలో పండుగ జరగడంతో ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.







## జీవన్ రెడ్డి నివాసంలో 'బ్రేక్ ఫాస్ట్' రాజకీయం

# మంత్రుల బుజ్జగింపులు ఫలించేనా?

**కరీంనగర్ :** దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్రను పోషించిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని దారికి తెచ్చుకునేందుకు అధికార పార్టీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. పార్టీ ఫిరాయింపులు, వలస నేతల ప్రాధాన్యతపై రగిలిపోతున్న జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రుల బృందం రంగంలోకి దిగింది. ఈ ఉదయం ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపును కూడా తిరస్కరించిన జీవన్ రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయన ఇంటికి వెళ్లారు. మీడియాను లోపలికి అనుమతించకుండా, అల్పాహారం చేస్తూ సుమారు గంటన్నర పాటు జీవన్ రెడ్డితో వీరు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.మంత్రుల బుజ్జగింపులు – తగ్గని జీవన్ రెడ్డి జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయనతో గంటల తరబడి చర్చలు జరిపారు. పార్టీలో మీ ప్రాధాన్యత తగ్గదు, తగిన గుర్తింపు ఇస్తాం అని మంత్రులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, ఆయన మనసు మార్చుకోలేదని తెలుస్తోంది. తన సొంత కేడర్‌కు అన్యాయం జరుగుతున్నప్పుడు పదవుల్లో కొనసాగడం వృథా అని ఆయన మంత్రుల వద్ద కుండబద్దలు కొట్టినట్లు సమాచారం. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీ నిష్ఫలమైందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు జీవన్ రెడ్డిపై కన్నేశాయి. అటు బీఆర్ఎస్ , ఇటు బీజేపీ ఆయనను తమ పార్టీలోకి ఆహ్వానించేందుకు

## లేపాక్షి ఆలయ అర్చకునికి శ్రీనివాస్ కుమార్ కు ఘన సన్మానం

------- అర్చకులు శ్రీనివాస కుమార్ సేవలు అమోఘం అంటూ కొనియాడిన వక్తలు



**లేపాక్షి సీమ వార్త :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా జిల్లాస్థాయి పురస్కారాన్ని లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ కుమార్‌ను అందుకు న్నారు. శనివారం అర్చకులు శ్రీనివాస్ కుమారును ఘనంగా సత్కరించారు. స్థానిక వీరభద్ర అన్న ప్రసా దం సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీనివాస్ కుమార్ ఆలయ అర్చకులుగా అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఆయనకు జిల్లా స్థాయి గుర్తింపు లభించడం లేపాక్షికి గర్వకారణమని కొని యాడారు. భవిష్యత్తు లో శ్రీనివాస్ కుమార్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, తద్వారా లేపాక్షి పుణ్యక్షేత్రం కీర్తిని మరింత పెంపొందిం చాలని లేపాక్షి వీరభద్ర అన్నప్రసాద్ ట్రస్ట్ సభ్యులు ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక రంగంలో ఆయ న చేస్తున్న కృషికి ఈ పురస్కారం తగిన గౌరవమని ట్రస్ట్ సభ్యులు పేర్కొ న్నారు. ఈకార్య క్రమంలో వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ ప్రతినిధులు, ఆలయ అభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌదరి మరణాన్ని మరువలేం..!!



-మొదటిపేజీ తరువాయి

ప్రజలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడిగా చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొల్ల బడ్జెట్ ...గోల్ మాల్ బడ్జెట్

**అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.**

**3లక్షల కోట్ల అప్పుచేసి మూడు అంటే మూడు పథకాలు పూర్తిచేయలేని దుస్థితి రేవంత్ రెడ్డిది.**

**తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ : సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**

**వనపర్తి :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు అన్ని మోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపూరితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. ఎన్నికల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను,విద్యార్థినులను,రైతులను,కార్మికులను,ఉపాధి కూలీలను, హరిజన, గిరిజన,బడుగు బలహీన,మైనార్టీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,గంధం.పరంజ్యోతి,గోపాల్ పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం.రాములు,కర్రెస్వామి,నాయకులు ధర్మా నాయక్, దేవర్ల. నరసింహ,నాగన్న యాదవ్,నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,వడ్డే. రమేష్ మంద.రాము,శంకర్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్:** ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ప్రార్థనల అనంతరం ఆయన చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసమంతా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల షాపింగ్ అవసరాలకు, ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశామని, అందరి సహకారంతో వేడుకలు విజయవంతంగా సాగాయని వివరించారు. పండుగ ఏర్పాట్లలో సహకరించిన మత పెద్దలకు, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తఫ్సీర్ ఇక్బాల్, (అడిషనల్ సిపి – సౌత్ రేంజ్), .డి.జోయల్ డెవిస్ జాయింట్ సిపి ట్రాఫిక్, ఎన్. స్వేతా, (జాయింట్ సిపి – నార్త్ రేంజ్), .ఆర్.వెంకటేశ్వర్లు డిసిపి సిఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఎస్. శ్రీనివాస్, (డిసిపి – రాజేంద్ర నగర్ జోన్), అవినాశ్ కుమార్ డిసిపి ట్రాఫిక్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చదువుకోమని తల్లి మందలింపు

## ఆత్మహత్యకు పాల్పడిన బాలుడు

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పూసల తండాలో పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్న రామదాసు, స్వప్న దంపతుల కుమారుడు పవన్(10), ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాలకు వెళ్లి చదువుకోమని తల్లి మందలించడంతో, ఈ నెల 11వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.